ప్రకాశం జిల్లా తేది:25.10.2024

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.ఎస్.,గారు

పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు వివరించిన జిల్లా ఎస్పీ గారు , పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుంది: జిల్లా ఎస్పీ గారు

అబ్బురపరిచిన పోలీస్ జాగిలాల విన్యాసాలు , పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గారు పోలీసు ఆయుధాల ప్రదర్శన (OPEN HOUSE ఎగ్జిబిషన్) ను ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విధి నిర్వహణలో వాడే పోలీస్ లు ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ గారు విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు స్మారకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. లా& ఆర్డర్ విషయంలో ప్రశాంత వాతావరణమునకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే GF రైఫిల్,.380 రివాల్వర్, ఏకే-47, 9 MM గ్లాక్ పిస్టల్., .303, 5.56 MM అండ్ 7.62 LMGs (లైట్ మెషిన్ గన్స్).7.62 MM SLR, , ఫెడరల్ గ్యాస్ గన్, వియల్ పిస్టల్,.303 రాయిట్ గన్, 303 రఫీల్, AK.47, 9 mm కార్బన్, ఇన్ శాస్ రైఫిల్, MP5K గన్స్, MP5A3 గన్స్, 51MM మోర్టార్,గ్యాస్ మున్షన్ అండ్ గన్, మల్టీ షెల్ లాంచర్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, ర్యాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, బాంబ్ బ్లాంకెట్, గ్రెనేడ్ HE 36, గ్యాస్ గ్రెనేడ్, పలు పరికరాలు, వివిధ రైఫిల్స్ & పిస్టల్, త్రోయింగ్ వెహికల్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, రబ్బర్ బుల్లెట్స్, ట్రాఫిక్ రూల్స్ మరియు చిహ్నలు, ట్రాఫిక్ పరికరాలు, రోడ్ సేఫ్టీ వాహనాలు, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్, నైట్ విజన్, డే విజన్ పరికరాలు, బైనాక్యులర్, డ్రోన్ కెమెరా, బాడి వోర్న కెమెరా, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ఫేక్ నోట్ డిటెక్టర్, వ్రేలిముద్రల సేకరించే పరికరాలు అవి పనిచేయు విధానం గురించి ఎస్పీ గారు విద్యార్థులకు, ప్రజలకు స్వయంగా వివరించారు.

అబ్బురపరిచిన పోలీస్ జాగిలాలు విన్యాసాలు , విన్యాసాలులో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ గారికి చీటా, మ్యాగీ, జాకీ జాగిలాలు గౌరవ వందనం చేశాయి మరియు ఒబిడియన్స్ వ్యాయామం తదుపరి మ్యాగీ జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. ఆ తర్వాత జాకీ జాగిలం తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు

ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను మరియు సేంట్ డిస్క్రిప్షన్ గుర్తించాయి. ఈ జాగిలాలు పేలుడు పదార్థాలు మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ జాగిలాలు చేసిన విన్యాసాలు విద్యార్థులను ఎంతగానే అబ్బురపరిచాయి.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.






